విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 18 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## రాజీవ్ యువ వికాసం స్కీమ్ పై మూడు రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ




రాజీవ్ యువ వికాసం స్కీమ్కు బ్యాంకర్లు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ స్కీమ్ను సాధారణ సంక్షేమ పథకంలా చూడొద్దని, దీని వల్ల యువత జీవితాల్లో మార్పురావడంతో పాటు రాష్ట్ర సంపద కూడా పెరుగుతుందని ఆయన తెలిపారు. అందుకే రాజీవ్ యువ వికాసం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 6 వేల కోట్ల దాకా ఖర్చు పెట్టబోతున్నదని.. లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల రూపంలో 1,600 కోట్లు ఇచ్చేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ స్కీమ్ కింద లబ్ధి పొందేవారికి వ్యాపారం చేసుకోవడం, లాభాలు సాధించడంపై అధికారులు కనీసం మూడు రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ ఇస్తారని డిప్యూటీ సీఎం వెల్లడించారు.వ్యాపారంలో ఇబ్బందులు ఏర్పడితే శిక్షణ సంస్థలు మద్దతు ఇస్తాయని బ్యాంకర్లకు ఆయన వివరించారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై బుధవారం ప్రజా భవన్ బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు సుదీర్ఘ సమావేశాలు నిర్వహించి మానవీయ కోణంలో రాజీవ్ యువ వికాసానికి రూపకల్పన చేశారని వివరించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఇంత పెద్ద మొత్తంలో స్వయం ఉపాధి పథకాలకు ఏనాడూ ఏ ప్రభుత్వమూ కేటాయింపులు చేయలేదని తెలిపారు. కొలువుల కోసం కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేండ్ల పాటు నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని అన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూనే మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం ఈ స్వయం ఉపాధి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. "స్కీమ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 6,000 కోట్లు ఖర్చు పెడ్తున్నది. బ్యాంకర్లు రూ. 1,600 కోట్లు లింకేజీ ఇచ్చేందుకు ముందుకు రావాలి. లబ్ధిదారులకు ప్రభుత్వ వాటా విడుదల చేయగానే, బ్యాంకర్లు లింకేజీ మొత్తాన్ని రిలీజ్చేయాలి. అలాగే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని లబ్ధిదారులకు అందజేయాలి.. దాన్ని లోన్లు, ఈఎంఐల కింద పట్టుకోవద్దు' అని ఆయన చెప్పారు.

## అకారణంగా సిజేరియన్ డెలివరీలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి, ఏప్రిల్17, మనవార్త.**
సరైన కారణం లేకుండా సిజేరియన్ డెలివరీలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సి – సెక్షన్ ఆడిట్‌ను మరింత పక్కద్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లలో నార్మల్ డెలివరీల సంఖ్యను మరింత పెంచాలన్నారు. నార్మల్ డెలివరీ వల్ల కలిగే లాభాలను, సి సెక్షన్ వల్ల జరిగే నష్టాలను యాంటి నాటల్ చెకప్స్ సమయం నుంచే గర్భిణులకు, వారి కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు. నార్మల్ డెలివరీల సంఖ్య పెంచేందుకు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ఇప్పించాలని సూచించారు. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో వసతులను మరింత మెరుగు పర్చాలని, ప్రభుత్వ హాస్పిటళ్లలో డెలివరీ చేయించుకునేలా గర్భిణులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఎండలు, అధిక ఉష్ణోగ్రతల వల్ల హాస్పిటల్స్‌లో గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని హాస్పిటల్స్‌లో ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన వార్డులలో ఏసీలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫైర్ సేఫ్టీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియపై మంత్రి ఆరా తీశారు. గతేడాది 8 వేలకు పైగా పోస్టులను భర్తీ చేశామని, మరో 6200లకు పైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఇందులో డాక్టర్, ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్, మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ తదితర పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులన్నింటికీ రాత పరీక్షలు పూర్తి కాగా, వెంటనే ఫలితాలు విడుదల చేసి, నెల రోజుల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందికి సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.

## వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు



వేములవాడలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈఓ వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి రూ. 38 కోట్లు మంజూరు దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, వేములవాడ దేవాలయ ఆలయ అభివృద్ధి కోసం 38 కోట్ల ప్రకటించారని అన్నారు. ఆగమ శాస్త్రం, వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఆలయం పునః నిర్మాణం చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. ఆలయ విస్తరణ పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల కోసం ప్రభుత్వం రూ. 76 కోట్లు, అన్నదాన సూత్రానికి 35 కోట్ల మంజూరు చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి సమాంతరంగా జరగాలని లక్ష్యంతో రోడ్డు వెడల్పు పనులకు 47 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు. అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్ పూర్తి చేశామని అన్నారు. ఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించారు. ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం, అభిషేకం మండపం, కోడె కట్టుట, క్యూ లైన్ తదితరు ఆర్జిత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థపతి వల్లినాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘు నందన్, ఆర్అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో బి అర్ ఎస్ నిర్వహించనున్న

# భారీ బహిరంగ సభ




తెలంగాణ తెచ్చిన పార్టీగా దేశంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన ప్రాంతీయ పార్టీగా రికార్డుకెక్కిన భారత రాష్ట్ర సమితి 25ఏండ్ల వసంతోత్సవాలను జరుపుకొంటున్న వేళ..గులాబీ శ్రేణుల్లో సంబురం కనిపిస్తున్నది. గులాబీ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రజతోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ ఆవిర్భావం రోజున అంతటా జెండా ఆవిష్కరణలు చేపట్టనున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యాలయాల్లో గులాబీ నేతలంతా సంబురాలు నిర్వహించి, అనంతరం ఎల్కతుర్తికి బయలుదేరనున్నారు. సాయంత్రం కేసీఆర్ హాజరయ్యే భారీ బహిరంగ సభకు శ్రేణులంతా హాజరవుతారు. చారిత్రక సభకు రవాణా సౌకర్యం కోసం బీఆర్ఎస్ కేంద్ర నాయకత్వం చొరవ తీసుకున్నది. ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా అద్దెకు తీసుకున్నది. ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేని చోట ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సైతం అందుబాటులో ఉంచనున్నారు. కేసీఆర్ సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు ముందస్తుగా కట్టుదిట్టమైన సౌకర్యాలను కల్పించనున్నారు. తొమ్మిది నియోజకవర్గాల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీల సమక్షంలో సమన్వయ సమావేశాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఉభయ జిల్లాల్లో పర్యటించి ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, ఆశన్నగారి జీవన్ రెడ్డి, బిగాల గణేశ్ గుప్తా, జాజాల సురేందర్‌తో చర్చించి రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు ప్రణాళికలను రూపొందించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## బెట్టింగ్ యాప్స్‌కు మరో యువకుడు బలి

### మొదట్లో బాగానే లాభాలు రావడంతో అత్యాశ




గద్వాల్ జిల్లా చెందిన పవన్ హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ జేఎన్టీయూలో ఎంటెక్ చదువుతున్నాడు. అత్తాపూర్ రెడ్డి బస్తీలో నివాసం ఉంటోన్న పవన్ గత కొంతకాలంగా బెట్టింగ్ యాప్స్‌లో బెట్టింగులు పెడుతున్నాడు. మొదట్లో బాగానే లాభాలు రావడంతో అత్యాశకు పోయాడు. ఒకేసారి లక్ష రూపాయలు బెట్టింగ్ పెట్టాడు. బెట్టింగ్‌లో ఓడిపోవడంతో ఒకేసారి లక్ష రూపాయలు పోయాయి. కాలేజీ ఫీజులు, హాస్టల్ ఫీజు కోసం తల్లిదండ్రులు పంపిన డబ్బులను సైతం బెట్టింగ్?లో పెట్టి పోగొట్టుకున్నాడు. మొత్తం బెట్టింగ్ మైకంలో మునిగిపోయిన పవన్.. చివరకు తన ఐఫోన్, రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్?ను అమ్ముకొని బెట్టింగ్‌కు పాల్పడ్డాడు పవన్. అవి కూడా పోయాయి. బెట్టింగ్ వల్ల ఒక్క రూపాయి లాభం రాకపోగా.. ఫోన్, బైక్, చివరకు తల్లిదండ్రులు పంపిన డబ్బులు కూడా పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ బాధలోనే అత్తాపూర్ రెడ్డి బస్తీలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చాడు. ఉన్నత చదవులు కోసం కొడుకుని నగరానికి పంపితే.. చివరకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడటంతో పవన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పవన్ ఆత్మహత్యకు బెట్టింగ్ ఒక్కటే కారణమా..? మరేదైనా ఉందా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. బెట్టింగ్ యాప్?ల ఉచ్చులో చిక్కుకుని ప్రాణాలు కోల్పోవద్దని పోలీసులు ఎంత హెచ్చరిస్తున్నప్పటికీ.. నిత్యం ఇలాంటి ఘటనలో ఎక్కడో ఒక చోటు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఇకనైనా యువత బెట్టింగ్ యాపులకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# కాంగ్రెస్ పాలనలో కార్మికులకు కష్టాలు....

**-సిఐటియు దుండిగల్ గండిమైసమ్మ మండల కన్వీనర్ బొడిగె..**

**దుండిగల్, ఏప్రిల్ 17(మన వార్త ప్రతినిధి)**
దుండిగల్ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుండి సరైన సమయంలో జీతాలు రాకపోవడంతో కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు దుండిగల్ మండల కన్వీనర్ లింగస్వామి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కార్మికులు కష్టాలు పడుతున్నారని సరియైన సమయంలో జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు దుండిగల్ మున్సిపల్ లో పనిచేసే కార్మికులకు ఈనెల 17వ తారీకు వచ్చిన జీతం రాలేదని కార్మికులు ఇంటి కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు చిన్న చిన్న అప్పులు కట్టలేక పొదుపు గ్రూపులు కట్టలేక నిత్యవసర వస్తువులు కొనలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు తక్షణమే కమిషనర్ స్పందించి వారి జీతాలు వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఒకటో తారీకున ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని తెలిపారు కానీ దుమ్ము ధూళి మురికిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు రావలసిన బట్టలు చెప్పులు సబ్బులు కొబ్బరి నూనెలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇవన్నీ విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా ప్రతినెల 5వ తేదీ వరకు జీతాలు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా తొందర్లోనే సబ్బులు బట్టలు, కార్మికులకు రావాల్సిన సౌకర్యాలని ఇస్తానని తెలిపారు ఈ ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ .సురేందర్ .ఎల్లయ్య .బాబు. స్వరూప.రేణుక. భవాని. కృష్ణవేణి. లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# మనుషులు సృష్టించిన దేవతలను పూజించరాదు



**-శివకుమార్ స్వామి..**

**జహీరాబాద్, ఏప్రిల్ 17 (మన వార్తా):** విగ్రహాలకు మొక్కితే తమ సమస్యలు తొలగవని బసవతత్వ వక్త శివకుమార్ స్వామి చింకేర అన్నారు. జహీరాబాద్ పట్టణం అదర్శ నగర్ అశోక్ కుమార్ బశెట్టి స్వగృహంలో జరిగిన 653 వ బసవ జ్యోతి కార్యక్రమంలో శివకుమార్ స్వామి ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. లింగయాత్ సమాజ్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరముల నుండి కుల మతాల కతీతంగా బసవ జ్యోతి ధార్మిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లింగాయత్ అనేది జాతి కాదని, మనిషి జీవన మార్గ ధర్మం అన్నారు. పంచ మార్గాలు, అష్టాంగ మార్గాలు అనుసరించాలని అన్నారు. సకల జగత్తులో భగవంతుడు నిరాకార రూపుడని, దేహం, రూపం, వర్ణం లేని వాడై సకల జీవాత్మలలో నిండి ఉండి, మొత్తం జగత్తును తనలో నింపుకుని ఉంటాడన్నారు. మనుషులు సృష్టించిన దేవతలను పూజించరాదని చెప్పారు. లింగాయత్ ధర్మ సూచనల ప్రకారం లింగాధరణ చేయాలని, విభూతి, రుద్రాక్షలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాయాత్ సమాజ్ అధ్యక్ష్య కార్యదర్శులు, ఇతర మతాల సభ్యులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్లో ఉచిత వైద్య శిబిరం



**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**
నిజాంపేట మండల పరిధిలోని వెంకట పూర్ కె గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అసైన్డ్ రాష్ట్ర భూ సమితి ప్రెసిడెంట్ బైండ్ల నందు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాజిరెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 200 పైగా ప్రజలకు ఉచిత టాబ్లెట్లు బిపి షుగర్ టెస్టులు మరియు అవసరమైన వారికి 60 మందికి పైగాచెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి సంబంధిత శరీర సంబంధవ్యాధులకు గాను ఉచితంగాను ఆపరేషన్ చేయించడానికి 60 మందికి పైగా రిఫర్ మల్లారెడ్డి గారి సౌజన్యంతో చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ప్రేమ,మల్లారెడ్డి హాస్పిటల్ బృందం డాక్టర్ పుజీత మనీష దుర్గా స్తుతి హరిఓం,స్టాఫ్ నర్స్ లు సోని గ్రాయత్రి ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి మహమ్మద్,హరి కృష్ణ, గట్టు ప్రశాంత్,మాజీ ఎంపిటిసి సిద్ధ రాములు,సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, సోమన్న, మహిపాల్, స్వామి, రాజేందర్ పరిశయ్య ,ఫీల్డ్ అసిస్టెంట్ కాసకైలాస్, నర్సింలు, పోశయ్య,పాల్గొన్నారు.

# రైతులు వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



**- ఎమ్మెల్యే సత్యం..**

**మన వార్త. ఏప్రిల్ 17 (మల్యాల ప్రతినిధి-కుందారపు రమేష్ )**
మల్యాల మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలతో పాటు, నూకపెల్లి, రామన్నపేట గ్రామాల్లో కూడా ఆయన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. అదేవిధంగా గత ప్రభుత్వం పైన ఆయన విమర్శలను గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మునీందర్, ఎంపీడీవో స్వాతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రాంలింగారెడ్డి, ఆనంద్ రెడ్డి, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు, దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్



**వేములవాడ , ఏప్రిల్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
భక్తులకు ఇబ్బందులు కల్గకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు.గురువారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈఓ వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పాత్రికేయులతో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ దేవాలయ ఆలయ అభివృద్ధి కోసం 38 కోట్ల ప్రకటించారని అన్నారు. ఆగమ శాస్త్రం, వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఆలయం పునః నిర్మాణం చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు.అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్ పూర్తి చేసామని అన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు చేపడ్తున్నామని అన్నారు. రాబోయే నెలలో రొడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా స్వామివారికి జరిగే పూజలు ఎక్కడ ఆటంకం కలగదని, ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు, భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.శృంగేరి పీఠం అనుమతులు తీసుకున్న తర్వాత ఆలయ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ నెలలో ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.లిరాజన్న భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు...లిఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించారు. ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం, అభిషేకం మండపం, కోడె కట్టుట, క్యూ లైన్ తదితరు ఆర్జిత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థపతి వల్లినాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘు నందన్, ఆర్అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రభుత్వ విప్, దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ దేవాదాయ శాఖ కమిషనర్,జిల్లా కలెక్టర్ పూజలు



**వేములవాడ , ఏప్రిల్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, వీటి డిఏ వైస్ చైర్మన్ %ఱ% సీఈఓ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తదితరులు గురువారం పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈఓ వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాజన్న ఆలయం, పార్కింగ్,ఆలయ పరిసరాలు పరిశీలించారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి, విస్తరణ పై ఆర్కిటెక్స్ , స్థపతులు సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, వీటి డిఏ వైస్ చైర్మన్ %ఱ% సీఈఓ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్షా సమావేశం నిర్వహిస్తారు.

# నేడు రైతు వేదికలో భూ భారతి అవగాహన సదస్సు



**రామాయంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**
రామాయంపేట మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సు నేడు రైతు వేదిక నందు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ రజనికుమారి తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ఫోల్డర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిందన్నారు.అందులో భాగంగా ప్రభుత్వం నూతనంగా ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.రైతుల భూమి హక్కుల భద్రత మరియు సత్వర పరిష్కారం కోసం రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రాత్మక మార్పు తీసుకురావడం కోసం ఈ భూ భారతి కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి కార్యక్రమంలో మండలంలోని రైతులు ఏవైనా భూ సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మండలంలోని రైతులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు పాల్గొంటారని తెలియపరచారు.

## రజతోత్సవ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి వాల్ పెయింటింగ్ చేసిన మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి



**చిన్న శంకరం పేట (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**
సంక్షేమ పథకాల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతు రుణమాఫీ కూడా ఏకకాలంలో పూర్తి చేయలేదని, రైతుబంధు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నదని, తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ వస్తేనే మా బతుకులు బాగుపడతాయని ప్రజలు ఆతృతగా చూస్తున్నారని, మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి అన్నారు, ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే బిఆర్ఎస్ రజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చిన్న శంకరం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ పట్టణ అధ్యక్షులు మామిళ్ల ఆంజనేయులు చిన్న శంకరంపేట మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రాజులతో కలిసి చలో వరంగల్ పేరుతో వాల్ పెయింటింగ్ చేశారు, బిఆర్ఎస్ నిర్వహించే రజథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ ఎమ్మెల్సీ షేరీ సుభాష్ రెడ్డిలు మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతు రుణమాఫీ కూడా ఏకకాలంలో చేయలేదని, ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని వారు ఎద్దేవా చేశారు, గురుకుల పాఠశాలలు అన్నిటిని ఒకే దగ్గర సమకూరుస్తూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల పేరుతో ప్రైవేట్ పాఠశాలలను పెంచి పోషించే విధంగా చేస్తున్నారని వారు అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం లేకుండా పోయిందని అన్నారు, ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే రజదోత్సవ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పట్లూరి రాజు,మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, కిష్టారెడ్డి, శేరిపల్లి మాజీ సర్పంచ్ రమేష్, పోచ గౌడ్, చిన్న శంకరంపేట పట్టణ అధ్యక్షులు ఏమచంద్రం, నరేష్, శ్రీనివాస్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట ఎస్ఐ రాజేష్ ని సన్మానించిన గౌడ సంగం సభ్యులు



**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**
నిజాంపేట మండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన బండి రాజేష్,ను నిజాంపేట మండల గౌడ సంఘం సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ కులస్తులు మాజీ ఎంపీటీసీ కిష్టా గౌడ్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ఎల్లా గౌడ్, అంజా గౌడ్,తాజా మాజీ ఉపసత్యనారాయణ గౌడ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి మేకలు మృతి



**జహీరాబాద్, ఏప్రిల్ 17 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషములకు పిడుగు పడింది. అట్టి పిడుగు పాటుకు గ్రామానికి చెందిన బాలయ్య అనే వ్యక్తికి చెందిన 20 మేకలు మృత్యువాత పడ్డాయి. నిరుపేదనైనా తనను ప్రభుత్వం ఆదుకోవాలని, మేకల ద్వారానే కుటుంబ జీవనం నడుస్తుందని బాధితుడు బోరున విలపించారు.

## భర్త కనపడుట లేదని భార్య పిర్యాదు



**జహీరాబాద్, ఏప్రిల్ 17 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం జాడీ మల్కాపూర్ గ్రామానికి చెందిన బల్లెపు సంగయ్య తండ్రి శంకర్ (34) కనిపించడం లేదని సంగయ్య భార్య బల్లేపు స్వప్న జహీరాబాద్ గ్రామీణ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసింది. అందిన సమాచారం ప్రకారం ఈ నెల 1 వ తేది మధ్యాహ్నం తిరుపతి వెళ్తానని చెప్పి జహీరాబాద్ నుండి వికారాబాద్ ట్రైన్ కి వెళ్లి అక్కడనుండి తిరుపతి వెళ్తానని చెప్పి వెళ్ళి ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద విచారించిన అతని జాడ తెలియలేదు. గతంలో కూడా రెండు మూడుసార్లు ఇలాగే తిరుపతికి వెళ్తానని వెళ్లి వచ్చాడు. ఈసారి ఇంకా రాకపోవడంతో అతని భార్య బల్లెపు స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇతని వివరాలు తెలిసినచో జహీరాబాద్ 8712656764, 8712661847 ఫోన్ నంబర్లకు తెలియ జేయాలని తెలిపారు.

## బోయినపల్లి మండల కేంద్రంలో ఐసిడిఎస్ అద్వర్యంలో ఫోషణ పక్షం వారోత్సవాలు



**వేములవాడ , ఏప్రిల్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
బోయిన పల్లి మండలం ఐసిడిఎస్ అద్వర్యం లో ఫోషణ పక్షం వారోత్సవాలు మండల స్థాయిలోనిర్వహించారు వేములవాడ సీడీపీఓ సౌందర్య మాట్లాడుతు ప్రతి గర్భిణి గర్భం దాల్చిన మొదటి నేల నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు ప్రాణాలిక ప్రముఖత తో పాటు మంచి ఫోషక ఆహారం తల్లులకు బలంతలు తీసుకోవాలి అని తల్లులకు వివరించారు ఆరోగ్య సూపవైసర్ హేమలత గర్భిని శుకప్రసవాల గురించి వివరించారు అనంతరం 6 నేలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమములు శ్రీమంతలు చేసారు ఈ కార్యక్రమములో ఐసిడిఎస్ సుపర్వైజర్ శంకరమ్మ నిర్మల బిసి రాజ్‌కుమార్ ఏఎన్ఎం ఉషారాణి బోయినిపల్లి మండల అంగన్‌వాడీ టీచర్లు ఆశాకార్యకర్తలు హెల్త్ సిబ్బంది గర్భిణి స్త్రీలు తల్లులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ హిమోపిలియా దినం



**–డాక్టర్లకు ఎం.ఎల్.హెచ్.పిలకు అవగాహన సదస్సు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రపంచ హిమోపిలియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలలోని వైద్య అధికారులకి , యం.యల్.యచ్.పి లకు గురువారం రోజు అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. మనోహర్ నేతృత్వంలో ప్రపంచ హిమోపిలియా దిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రక్తం సరైన విధంగా గడ్డకట్టకపోయే ఒక అరుదైన అనారోగ్య స్థితి. ఈ వ్యాధితో బాధపడుతున్నవారికి జీవితాంతం చికిత్స..జాగ్రత్తలు తప్పనిసరి అవసరం. ప్రపంచ వ్యాప్తంగా హిమోఫిలియా మరియు ఇతర రక్త సంబంధిత వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించడానికి అందరు కృషి చేయాలని , సరైన సమాచారం.. సకాలంలో వైద్య సహాయం..సహృదయ సమాజం సహకారం ద్వారా హిమోఫిలియా బాధితుల జీవితాన్ని మరింత ఆరోగ్యకరంగా , సుఖకరంగా మార్చవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా డా. సాయి శోభ , ప్రోగ్రాం అధికారి టిబి లెప్రసీ మాట్లాడుతూ హిమోఫిలియా అనేది ఒక జన్యువు సంబంధిత రుగ్మత , దీనిలో రక్తం గడ్డకట్టే సామర్థ్యం తగ్గిపోతుందని , హిమోఫిలియా ఉన్నవారికి రక్తస్రావం చాలా సులభంగా.. ఎక్కువ సేపు జరుగుతుంది. హిమోఫిలియాను చికిత్స ద్వారా నియంత్రించవచ్చు. ఈ వ్యాధితో బాధపడే వారు సాధారణ జీవితం గడపవచ్చు. రక్తస్రావం రుగ్మతల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి , హిమోఫిలియా ఉన్నవారికి సహాయం చేయడానికి ఒక మంచి అవకాశం. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం వేర్వేరు థీమ్స్‌తో జరుపుకుంటారు. ఈ సంవత్సరం థీమ్ అందరికీ యాక్సెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓలు డాక్టర్ యశోద , డాక్టర్ శిల్పిని , అలాగే ప్రోగ్రాం ఆఫీసర్స్ రామకృష్ణ (పోచి) టిబి లెప్రసీ సాయి శోభ , పిఓడిటిటి వీణ , డిపిసి ఇస్తారి , మరియమ్మ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతాప చంద్రమౌళికి కుమ్మరి శంకర్ కి ఘన సన్మానం



**వేములవాడ ఏప్రిల్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 1984లో అంబేద్కర్ విగ్రహాన్ని వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయడానికి కృషిచేసిన మాజీ సర్పంచ్ ప్రతాప చంద్రమౌళిని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కోఆర్డినేటర్ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ 1984 ప్రాంతంలో సర్పంచిగా ఉన్న ప్రతాప చంద్రమౌళి వేములవాడ పట్టణ నడి ఒడ్డున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం ఎంతగానో కృషి చేశారని, విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం పోరాడుతున్న సెంట్రింగ్ కార్మికుల పక్షాన నిలబడి మానవత్వాన్ని చాటుకున్న మహా మనిషి ప్రతాప చంద్రమౌళి అని ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం వేములవాడ డివిజన్ స్థాయి అంబెద్కర్ అభిమాన ప్రజా సంఘాల నాయకులను కోఆర్డినేట్ చేసిన కుమ్మరి శంకర్ ని జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాజుల పోశెట్టి, పెంట దుర్గాప్రసాద్, పెంట బాబు, గుడిసె మనోజ్ కుమార్, పర్లపెల్లి అంజి, మూలే కిషోర్, జింక శ్రీధర్, కడారి రాములు, కుమ్మరి లక్ష్మీరాజం, కోరెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేగవత్ తండా లో పోషణ పక్షం పక్వాడ్ రుద్రంగి మండల స్థాయి కార్యక్రమం



**వేములవాడ , ఏప్రిల్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు పోషణ పక్వాడలో భాగంగా గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని దెగవత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో పోషణ జాతర కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండల ఎంపీడీవో నటరాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఏ ఆహార పదార్థంలో ఎలాంటి పోషక విలువలు ఉంటావో తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది. మనిషి జీవితంలో మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. బరువు తక్కువ పిల్లలు లేకుండా చూడాలని తెలియజేశారు. అంగన్వాడి సేవలు అందరు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అందరూ అంగన్వాడి టీచర్స్ దేగవత్ తండా కార్యదర్శి శివప్రసాద్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు స్కూల్ టీచర్స్ మరియు తల్లులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం పై విస్తృత ప్రచారం, కలెక్టర్ సందీప్ కుమార్




**వేములవాడ, ఏప్రిల్ 17 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
బోయినపల్లిలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్, నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బోయినపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులు, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఈ నెల 17 నుంచి ఈ నెల 29 వ తేదీ వరకు ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వివరించారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని,పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని తెలిపారు.వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఈనెల 27న చలో వరంగల్.. కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం



**–కార్యకర్తలకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్..**
**–హాజరైన ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**
భువనగిరి పార్లమెంట్ ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభ విజయవంతం కోసం నిర్వహించిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిలుగా పాల్గొన్న మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభకు ఆలేరు నియోజకవర్గం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని నాయకులకు కార్యకర్తలకు పిలిపు నిచ్చారు. మార్పు కోరి హరి గోసలు పడుతున్నామంటూ నియోజకవర్గ పట్టణ పల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ మళ్లీ రావాలి మా బతుకులు మారాలి..కాంగ్రెస్ ప్రజా పాలన వద్దు..బిఆర్ఎస్ పాలనే ముద్దు అని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు. ఈ సభకు హజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెస్ సోలా గుండెల్లో రైళ్లు పరుగేత్తాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి , ఏమ్మడి రాంరెడ్డి , మాజీ జడ్పీటీసీ తోటకూర అనురాధ మండల పార్టీ నాయకులు , గ్రామ స్థాయి నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**

రోడ్డుపై దాన్యం ఆరబోయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డుపై దాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెట్టడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని, కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపై ధాన్యాన్ని ఆరబెట్టకూడదని, ఎవరైనా ధాన్యం రోడ్లపై ఆరబోస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై నారాయణ గౌడ్, తెలిపారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో గురువారం రోజు ఎస్ ఆర్ ఫ్లెక్స్ అండ్ డిజిటల్ ప్రింట్ అధినేత పుప్పాల తేజ శ్రీకాంత్ గార్ల పుత్రికలు చిరంజీవులు ద్వితా శ్రీ నిషికా శ్రీ మొదటి జన్మదిన వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై చిన్నారులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం మండల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గొప్ప చట్టం




**హసన్ పర్తి ఏప్రిల్ 17(మనవార్త ప్రతినిధి)**:రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్లో భూభారతి చట్టం, రైతుల చుట్టం భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు.భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చాలామంది నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు.సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో తొలిసారిగా హసన్ పర్తిలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు,ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాల న్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.సదస్సులో పాల్గొన్న రైతులు,ప్రజలు ఇంతకు ముందు ధరణి లో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూభారతి చట్టంలో ఎలాంటి రైట్స్ ఉన్నాయనేది అడిగారని, అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్డీవో, తహసీల్దార్ లు వివరించారని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను తెలియజేసేందుకు కరపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. సర్వేయర్లతోపాటు లైసెన్సుడ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పోరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.


## టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు రాచూరి శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 17 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు రాచూరి శంకర్ హనుమాన్ బస్తీ నందు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాసూరి శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినటబీఆర్ఎసపార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ ఈ సందర్భంగా వనమా రాఘవేందర్ రావు మాట్లాడుతూ టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు రాసూరి శంకర్ మృతి టీబీజీకేఎసయూనియన్ కు తీరని లోటని శ్రీ వనమా రాఘవ అన్నారు వనమా రాఘవ వెంట ఉర్దూగర్ మాజీ చైర్మన్ ఎస్.కె అన్వర్ పాషా మాజీ కౌన్సిలర్లు రుక్మాంధర్ బండారి అంబుల వేణు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొందుగుల శ్రీధర్, నగేష హనుమాన్ బస్తి బిఆర్ఎసపార్టీ నాయకులు పాల్గొని రా సూరి శంకర్ మృతికి సంతపం తెలియజేశారు.

# రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీల పేర్లను చార్జిషీటులో చేర్చడాన్ని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో గురువారం రోజు రోడ్డుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారాని , త్యాగాల గాంధీ కుటుంబంనికి చెందిన రాహుల్ గాంధీ , సోనియా గాంధీలకు దేశంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక , రాహుల్ గాంధీ ప్రభంజనాన్ని తట్టుకోలేక , ప్రజా స్వామ్యాన్ని రక్షించాలని పార్లమెంట్ లో పోరాటం చేస్తుంటే , అక్రమంగా ఈడి దాడులు , కేసులు పెట్టడం త్యాగాల కుటుంబన్నీ రోడ్డు పాలు చేయడం బాధాకరమన్నారు. మోడీ మతోన్మాద శక్తుల తోటి ప్రజా స్వామ్యాన్ని కూలి చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని రక్షించి , రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని , అందుకనే కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు ప్రతి గ్రామాలలో పల్లెలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

# స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి ఘనంగా తిరుప్పావడ సేవ



**-శోభాయిమానంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ..**

**-మాడ వీధుల్లో శోభాయ మానంగా శ్రీనివాసుడి తీరు వీధి ఉత్సవ సేవ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగిరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు , వడ , తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3200 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# భూ భారతి చట్టం ద్వారా రైతులకు పరిష్కారం దొరుకుతుంది

**-భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై ప్రజలకు అవగాహన సదస్స..**

**-హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి సత్వర పరిష్కార మార్గం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. గురువారం రోజు ఆత్మకూరు మండల కేంద్రంలో భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సలో పాల్గొన్న ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఈ సందర్భంగా డా.బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి ఒక్కరికి వారి భూమి వారికి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని , ఈ చట్టం ద్వారా గ్రామ గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని , గతంలో భూమి సమస్యలు గ్రామాలలో చాలా ఉండేవని , ఆ సమస్యలు అధికారుల ద్వారా పరిష్కారం కాకపోతే కోర్టుల చుట్టూ తిరిగి సమస్య పరిష్కారం అయ్యేది కాదని , ఇప్పుడు నిజమైన రైతుకు మేలు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి ఈ భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతుందన్నారు. మీ మీ గ్రామాలలో కూడా రైతులకు అవగాహన కల్పించి భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించుకోవచ్చు అన్నారు. రైతులకు ప్రభుత్వం పెద్ద పీఠం వేసిందన్నారు. రైతుల భూ సమస్యలు మార్పులు చేర్పులు , మ్యుటేషన్ , ఇతర సమస్యలకు ఈ భూ భారతి చట్టం ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి గ్రామంలో భూ సమస్య లేని గ్రామాలుగా ఉండాలని , దృఢ సంకల్పనతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. భూమి అంటే సర్వహక్కు భూమి యజమాన్యుడికి ఉండే విధంగా ఉండాలని..దీన్ని ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఈ చట్టాన్ని తీసుకొచ్చినందుకు అభినందనలను తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూధర్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ సమస్య పై ఒక వ్యక్తి చేసుకున్న దరఖాస్తు దానిలో కబ్జా మాత్రం సగం సగం పంచుకున్నారని , పట్టా మాత్రం ఇతరుల పేరు మీద నమోదు అయిందని దాన్ని పరిష్కారంకు గతంలో చట్టం లేనందున కోర్టుకు పంపడం అక్కడ కూడా కొన్ని సమస్యలు పరిష్కారం కాకపోవడం వంటి రకరకాల సమస్యలు ఉండేవని , ఇప్పుడు ధైర్యంగా భూభారతి చట్టం ద్వారా ఇబ్బందులు పోతాయని , భూభారతి అప్పిలేట్ అధికారిగా ఆర్డిఓ ఉంటారని ఏమైనా భూ సమస్యల పై అన్యాయం జరిగితే ఆర్డిఓ సవరించి చట్టం ద్వారా న్యాయం జరిగేలా చేస్తారన్నారు. భూభారతి రైతులకే ఒక ధైర్యం కాదని అధికారులకు కూడా భూ సమస్య పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఒక ధైర్యం అని కలెక్టర్ తెలిపారు. ప్రజలు భూ సమస్యల వల్ల కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ఏమైనా భూ సమస్య ఉంటే సులభతరంగా పరిష్కరించు కోవచ్చని , స్థానిక తహసిల్దార్ పరిధిలో కాకపోతే ఆర్డీవో పరిధిలో పరిష్కారం జరుపుతారని , ఆర్డీవో పరిధిలో కూడా పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తారని , కలెక్టర్ స్థాయిలో కూడా కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ భూభారత్ చట్టం ద్వారా పేదలకు న్యాయం చేసే చట్టం తెచ్చినందుకు ప్రభుత్వంకు అభినందనలు తెలపాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. నిజమైన నిరుపేదలకు అన్ని రకాల భూ సమస్యలు శాశాశ్వత పరిష్కారానికి భూ

# గంభీరావుపేటలో ఫోటో కాల్ వివాదం



**గంభీరావుపేట ఏప్రిల్ 17 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల వాగ్వాదంకొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవం వద్ద నాయకుల తోపులాట ఉద్రిక్తత పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ ఫ్లెక్సీ వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో లేదని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులతో వాగ్వివాదానికి దిగారు. ఒకరినొకరు తోసుకొని చేయి చేసుకునే సంఘటన వరకు దారి తీసింది. గంభీరావుపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో గురువారము కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు రాగా అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఫోటో ఎందుకు లేదని బిఆర్ఎస్ నాయకులు లింగం యాదవ్ పెద్దవేని వెంకటి కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. ఒకరినొకరు వ్యక్తిగత దూషణలు దిగడంతో తీవ్ర ఉద్విత ఏర్పడింది. టిఆర్ఎస్ నాయకులు అసభ్య పదజాలం నోరు జారడంపై వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అదే పదజాలంతో ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బిఆర్ ఎస్ నాయకులు ఒకరినొకరు తోపుకునే పరిస్థితికి వెళ్ళింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ప్రేమానందం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి ఉద్రిక్తతను నివారించారు. ఫ్లెక్సీ పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి ఇరు పార్టీల నాయకులు పరస్పర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ముందస్తు ఇలాంటి ఉద్రిక్తత చోటు చేసుకోకుండా ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట్, వీర్నపల్లి ఎస్సైలు రమాకాంత్, ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చందంపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రారంభించిన సొసైటీ చైర్మన్ సత్యనారాయణ

**చిన్న శంకరంపేట (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**

చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో స్థానిక సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ చింతల సత్యనారాయణ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, ఆయన రైతులను కోరారు, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తేవాలని ఆయన అన్నారు.

# "చలో వరంగల్" పోస్టర్ ఆవిష్కరణ...



**-గులాబీ జెండాను గుండెలకు హత్తుకుందాం.**
**-ఊరు వాడా కదులుదాం..**
**వరంగల్లుకు పోదాం...**

**హసన్ పర్తి ఏప్రిల్ 17(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభ చలో వరంగల్ పోస్టర్ ను హసన్ పర్తి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రజతోత్సవ సభకు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కేసీఆర్ నాయకత్వమే మనకు శ్రీరామ రక్ష అని నాయకులున్నారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినీకర్, 66వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ ,1వ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్ గారు,జిల్లా నాయకులు పోలపల్లి రామ్ మూర్తి,హసన్ పర్తి మండల మాజీ ఎంపీపీ కొండపాక రఘు,సత్యపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు గిన్నారపు రవీందర్, 66వ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్,చాతల్ల వేణుగోపాల్,బి ఆర్ ఎస్ వి నాయకులు జట్టి రాజేందర్,గొర్రె రమేష్, నేనునూరి నాగరాజు, ఆరే పల్లి శ్రావణ్,పుల్ల నరేష్,వేల్పుల సాయి కుమార్ యాదవ్ తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ఇల్లంతకుంట ఏప్రిల్ 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గురువారం శేషాద్రి గార్డెన్స్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొన్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటు పాఠశాలలో గడిపిన తమ జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాన బాబు,చేరాల తిరుపతి,రాకం సుమన్,మ్యాకాల ఐలయ్య,పూర్వ విద్యార్థులు నరేష్,రమేష్,మనోజ్,సందీప్,ఇమ్రాన్,వెంకటేష్,తిరుపతిబాబు,ఉమ,స్వాతి,ప్రణిత,జ్యోతి,మౌనిక,మంజుల,మౌనిక,రమణి,శ్రీలత,అనిత పాల్గొన్నారు.

# వరిదాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**జమ్మికుంట, ఏప్రిల్ 17( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్ సంపత్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ స్వప్న సదానందం తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గురువారం ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు రాష్ట్రంలో తక్కువ శాతం వరి పంట పండించేవారని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే సి ఆర్ రైతే రాజు కావాలనే ఉద్దేశంతో వారి పంట ఎక్కువ శాతం పండించేలా ప్రతీ ఆయకట్టు ప్రాంతానికి సాగునీరు అందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారి ధాన్యాన్ని కొనుగోలు చేశారని చెప్పారు.అదేవిధంగా కాంగ్రెసు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని చెప్పారు.తూకలలో మోసాలు లేకుండా ఒక బస్తాకు 41 కిలోకు ఎక్కువ పెట్టకుండా చూడాలని,కాంగ్రెసు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.అనంతరం మార్కెట్ చైర్మెన్ స్వప్నా సదానందం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సోదరుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల పాలనలో రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. సన్నపు వడ్లు క్వింటాకు 500 రూపాయల బోనస్, ఎరువులు విత్తనాలు ఇచ్చిందన్నారు. మార్కెట్ కు వడ్లను తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎండ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు,రైతులు దళారులను నమ్మి ప్రైవేటుకు వ్యాపారస్తులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ మల్లేశం, గ్రేడ్ టు సెక్రెటరీ రాజు, జమ్మికుంట మండల రెవిన్యూ ఆర్ ఐ గడ్డం శంకర్,జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సీఈవో రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట మండల అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎగ్గిటి సదానందం, మహమ్మద్ రషీద్ పాషా, కందాల తిరుపతి, దిడ్డి శ్యాం కుమార్, నల్లగోని సతీష్ గౌడ్ శ్రీపాల్ రెడ్డి మాదాసి సునీల్ ఎన్ రాజేశ్వర్ రావు టి శ్రీనివాస్ ఎం సురేష్ గడ్డం దీక్షిత్ ఎం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కనపర్తి లింగారావు,అంబాల రాజు, బండారి ప్రశాంత్,మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు విజయవంతం చేయండి



**తలకొండపల్లి.ఏప్రిల్ 17 మన వార్తా ప్రతినిధి.**
**-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి...**

తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేవకి గార్డెన్ తేదీ 19-4-25 శని వారం రోజు మధ్యాహ్నం2 గంటలకుప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి ముఖ్య అతిథిగా మన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి.విచ్చేయుచున్నారని. కావున తలకొండపల్లి మండలంలోని రైతులు సింగల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీసీసీ, డిసిసి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉప సర్పంచ్ లు సింగల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధసంఘాలఅధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గ్రామ మొదటి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన గుండారపు కృష్ణారెడ్డి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో రెండు రోజుల క్రితం మరణించిన 1958లో పెద్దలింగాపూర్ తొలి సర్పంచ్,మాజీ సెస్ డైరెక్టర్ కేతిరెడ్డి రాంరెడ్డి(95)అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి గురువారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కంకణాల శ్రీనివాస్ రెడ్డి,కంది భాస్కర్ రెడ్డి,అబ్బాడి తిరుపతిరెడ్డి,వరుస కృష్ణ హరి,ఇల్లంతకుంట గ్రామ శాఖ రెడ్డి అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి,జిల్లా రెడ్డి సంఘం మాజీ ఉపాధ్యక్షులు పాశం రాజేందర్ రెడ్డి,పెద్ద లింగాపూర్ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఉపాధ్యక్షులు కరివేద రవీందర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ కేతిరెడ్డి నారాయణరెడ్డి,కోశాధికారి కేతిరెడ్డి వెంకటరెడ్డి,జాయింట్ సెక్రెటరీ కరివేద రమణారెడ్డి,మాజీ జాయింట్ సెక్రెటరీ కేతిరెడ్డి వెంకట్ రెడ్డి,కరివేద రామచంద్రారెడ్డి,బాల్ రెడ్డి లు పాల్గొని సంతాపం ప్రకటించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



**ఏప్రిల్ 17 మనవార్త ప్రతినిధి**

తలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్.జయమ్మవెంకటయ్యప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తలకొండపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు... అధికారంలోకి రావడానికి అమలు కాని హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ఇప్పుడు ప్రజలను మోసం చేస్తూ ఉందని అన్నారు.రైతులకు రుణమాఫీ రైతు బంధు వివాహం జరిగిన మహిళలకు తులం బంగారం ఇస్తామని మోసం చేసిందని అన్నారు.ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరఫున పోరాటం చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు జంగయ్య,నాయకులు మండల కృష్ణయ్య, రవీందర్,అశోక్ గౌడ్, కొండల్, వెంకటేష్, వెంకటయ్య, మల్లేష్, నర్సింహా,లింగం యాదవ్, రాఘవేందర్, జాను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్..



**హుజూరాబాద్,ఏప్రిల్ 17( మన వార్త ప్రతినిధి):**

పేద కుటుంబంలో ఉండి పరిస్థితులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 మండలాలు,2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు,76 లక్షల విలువచేసే చెక్కులను ప్రణవ్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని,వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిననాటినుండి 1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత చింత సత్తి గారికి ఘన సన్మానం



**తాడూర్. ఏప్రిల్ 17. మన వార్త ప్రతినిధి.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న 134వ జయంతి సందర్భంగా హైదరాబాదురవీంద్రభారతి.లోనిర్వహించిన షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వర్కింగ్ చైర్మన్లు చెరుకు రామ్ చందర్ ఇటిక రాజు సమక్షంలో బి.ఆర్,అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డులు అందించడం జరిగింది, అందులో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా, తాడూరు మండల కేంద్రానికి చెందిన చింత సత్తి కి దళిత రత్న అవార్డురావడంఅభినందనీయమని, నాగర్ కర్నూల్ జాతీయ మాల మహానాడు, నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ తరఫున నాగర్ కర్నూల్ పట్టణంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్లో చింత సత్తి కి దళితరత్న అవార్డు దక్కడం జిల్లాకే కాకుండా దళిత సమాజానికి ఒక నిదర్శనమని చిన్న కార్యకర్త నుంచి అనేక కుల సంఘాలలో దళిత సంఘాలలో మమేకమై అనేక ఉద్యమాలను నడిపి కులమత బేధాలకు తావు నీవ్వకుండా దళితుల సమస్యల దళిత జాతి కోసం పోరాటం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ఆయన ఆశయ సాధన కోసం కోసం నిరంతరం పరితపిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ బడుగు బలహీన వర్గాల పిల్లలకు చదువే మార్గంగా ముందుకు నడవాలని యువతరానికి లీడర్షిప్ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ యంగ్ డైనమిక్ లీడర్ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మరియు రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలోమాల మహానాడు సంఘాన్ని నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తూ నిరంతరం మీటింగులు పెడుతూచైతన్యంచేస్తున్నటువంటి నాయకుడు చింతసత్తి కి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నాగర్ కర్నూల్ జిల్లా మాల మహానాడు తరఫున సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కన్వీనర్ గాజుల భాస్కర్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కూన గోవర్ధన్. సామ రమేష్.సామ మహేష్. కూన నిరంజన్. నాయిని వెంకటయ్య. ఎద్దుల ఉదయ్. శివ. శ్రీకాంత్. సీతారాములు. శాంత కుమార్. మైబు. జెట్టి చంద్రయ్య. మద్దెల చంటి. చింత కురుమూర్తి. శ్రీను. ఆలూరి కర్ణ కుమార్. సంకి కురుమయ్య. తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు



**–శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.**

**జమ్మికుంట/ ఇళ్ళందకుంట,ఏప్రిల్ 17( మన వార్త ప్రతినిధి)** :అపర భద్రాద్రిగా పిలిచే హుజూరాబాద్ నియోజకవర్గలోని ఇళ్ళందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానలో ఏప్రిల్ 4 నుండి 16 వరకు,13 రోజులపాటు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించినట్లు,బ్రహ్మోత్సవాలకు సహకరించిన అధికారులకు, ప్రతీ ఒక్కరికీ ఆలయ చైర్మెన్ రామారావు కృతజ్ఞతలు తెలిపారు. 13 రోజులు కార్యక్రమాల్లో వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషమని ఈ 13 రోజులు ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు మరియు పెద్ద వ్రతం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరయ్యారని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ మరియు ధర్మకర్తల మండలి తరఫున అన్ని ఏర్పాట్లు చేసాం. ధర్మకర్తల మండలి మరియు దేవస్థాన అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించామమని, మాకు సహకరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది,వారికి మరియు వివిధ ప్రభుత్వ శాఖలు,పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,హెల్త్ డిపార్ట్మెంట్ ,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ, మంచినీటి సరఫరా,అగ్నిమాపక సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వారు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, మండల ప్రజలకు దేవస్థానం అధికారులకు, సిబ్బందికి,భగవత్ భక్తులకు మరియు మా ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు,అభినందనలు తెలుపుతున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,మలేష్,కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు,మధుకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,రాజేందర్,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్..



**హుజూరాబాద్,ఏప్రిల్ 17( మన వార్త ప్రతినిధి):** పేద కుటుంబంలో ఉండి పరిస్థుతులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 మండలాలు,2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు,76 లక్షల విలువచేసే చెక్కులను ప్రణవ్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని,వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిననాటినుండి 1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉ ంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి




**–ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి డిమాండ్....**

**–ఈడీ కార్యాలయం ముందు భారీ ధర్నా..**

**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాన్కర్ చారి, ఏప్రిల్17, మనవార్త.**

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసు నమోదు చేసిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమంగా ఈడి కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ లోని ఈడి కార్యాలయాన్ని ముట్టడించారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముట్టడికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేశారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో నెంబర్ వన్ గా దూసుకెళ్తున్న ఎస్ మొబైల్ స్టోర్




**కరీంనగర్ ఏప్రిల్17( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** కరీంనగర్ పట్టణంలో కొత్త ఆఫర్లతో ఎస్ మొబైల్ స్టోర్ పట్టణంలో నెంబర్ వన్ గా దూసుకెళ్తుంది. పట్టణంలోని టూ టౌన్ ఏరియాలోని ఎస్ మొబైల్ స్టోర్ లో భారతదేశపు నెంబర్ వన్ గా నిలిచిన వివో కంపెనీ లోని కొత్త మోడల్ అయిన సరికొత్త టెక్నాలజీతో వివో వి50ఈ మొబైల్ ను గురువారం వివో మేనేజర్ కే.భాస్కర్ ఎస్.వికాస్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎస్ మొబైల్ షాప్ యాజమాన్యం పులి ప్రవీణ్ గౌడ్, వివో విబిఎ షాబాజ్ ఖాన్ లు మాట్లాడుతూ ముప్పైవేల తక్కువ ధరతో మొదటిసారి ఐపి68, ఐపీ69 వాటర్ ప్రూఫ్ టెక్నాలజీ, సోనీ ఐమాక్స్ కెమెరా ఇలా ఎన్నో ఫ్యూచర్లు ఉన్నాయని వారు తెలిపారు. అంతేకాకుండా వివో వి50ఈ మొబైల్ కొన్న ప్రతి కస్టమర్ కి అద్భుతమైన ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి గొప్ప అవకాశాన్ని కస్టమర్లు సద్వినియం చేసుకోవాలని కోరారు.అలాగే మా ఎస్ మొబైల్ స్టోర్ లో ప్రతి కస్టమర్ కి ఇలా ప్రత్యేకమైన ఆఫర్ లు ఇస్తూ కస్టమర్ల మన్నలు పొందుతున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ సయ్యద్ యాసిన్, ఎన్.నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం



**గజ్వేల్ ఏప్రిల్ 17 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద గురువారం అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, కీర్తి శేషులు మర్యాల రాములు, శాంతమ్మ దంపతుల వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మర్యాల లింగం,శ్రీనివాస్,మురళి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, అయిత సత్యనారాయణ, తోట బిక్షపతి,జిల్లా రాములు, నాగరాజు,వెంకటేశ్,శ్రీహరి, బుద్ధ శంకరయ్య, కాపర్తి వైకుంఠం, నోముల మహేందర్,సాయి కుమార్, గందే సంతోష్, మర్యాల లింగం,శ్రీనివాస్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి చలివేంద్రం నందు మజ్జిగ పంపిణీ..



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శత జయంతి (100వ పుట్టు పండుగ) ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవా సంస్థలు యాదాద్రి భువనగిరి జిల్లా యందు గల భువనగిరి సమితి వారు గురువారం రోజు కొత్త బస్టాండ్ లో వీరభద్ర షాపింగ్ మాల్ భువనగిరి వారి సహకారంతో 25 కేజీల మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న సాయి బంధువులు సోమ కృష్ణమూర్తి , పెంట బాలరాజు , సిహెచ్ రాజు , గోపి రాజు వెంకటేశం , కొడారి వెంకటేశం సాయి బంధువులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి మజ్జిగ దాత రచమల్ల వినోద్ ప్రవీణ్ కుమార్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్..



**జమ్మికుంట, ఏప్రిల్ 17( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని దుర్గ కాలనీకి చెందిన పురంశెట్టి తిరుపతి ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురువారం పరామర్శించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉ ండాలనీ,అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.